కరీంనగర్‌లోని మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న మేయర్ సునీల్‌రావు, కార్పొరేటర్లు, అధికారులు

గంగాధర: మధురానగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కొండగట్టు దేవస్థానం డైరెక్టర్ నర్సయ్య, నాయకుడు యాదగిరి, తదితరులు

చొప్పదండి: పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

అంబేద్కర్ అందరివాడు

- జిల్లా వ్యాప్తంగా రాజ్యాంగ నిర్మాత వర్ధంతి
- నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు

కరీంనగర్ బస్టాండ్‌లో అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఆర్ఎం సుచరిత, సిబ్బంది

కార్పొరేషన్, డిసెంబర్ 5: అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని మేయర్ యాదగిరి సునీల్‌రావు తెలిపారు. నగరంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. కార్యాలయ ఆవరణలోని రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక కోర్టు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ సునీల్‌రావు మాట్లాడుతూ, యువత అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బోనగిరి శ్రీనివాస్, కార్పొరేటర్లు గంట కళ్యాణి, చాడగొండ బుచ్చిరెడ్డి, కంసాల శ్రీనివాస్, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. అలాగే, నగరంలోని అంబేద్కర్ విగ్రహానికి పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ విగ్రహానికి మూడో డివిజన్ కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు క్రాంతి, సాంబయ్య, అశోక్, నవీన్, శ్రావణ్, కళ్యాణ్, జయరాజ్ పాల్గొన్నారు.

కలెక్టరేట్, డిసెంబర్ 6: స్థానిక కోర్టు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి ఎంఐఎం నగర అధ్యక్షుడు, తెలంగాణ హజ్ కమిటీ సభ్యుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ ఫ్లవర్ మర్చంట్ అండ్ బొకేస్ అసోసియేషన్ సభ్యులు, కరీంనగర్ ఓల్డ్ టైర్ వర్కర్స్, ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ రూరల్, డిసెంబర్ 6: చామనపల్లిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ చిత్రపటానికి ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, సర్పంచ్ బోగొండ లక్ష్మి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు చామనపల్లి మల్లయ్య, అడ్వకేట్ కృపాకర్, శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ శంకరయ్య, మాజీ ఎంపీటీసీ అశోక్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, బాబు, రామస్వామి, ఎల్లయ్య, కే అంజయ్య, గజ్జెల అంజయ్య, బాబు, నరేశ్, సంపత్, మధు, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు. మొగ్దుంపూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి, చిత్రపటానికి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు వడ్లూరి అశోక్, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ జక్కం నర్సయ్య, ఎంపీటీసీ దామెరపల్లి పుష్ప, ఉపసర్పంచ్ కూకట్ల తిరుపతి యాదవ్, అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షుడు మీసాల ఆంజనేయులు, వడ్లూరి ఉపేంద్ర, జనరల్ సెక్రటరీ మీసాల ప్రశాంత్, కోశాధికారి మీసాల తిరుపతి, సంయుక్త కార్యదర్శి వడ్లూరి సంజయ్, యూత్ అర్గనైజర్ తాండ్ర పరమేశ్, కల్చరల్ సెక్రటరీ పోతర్ల మునీందర్, మీసా శంకర్, బాలకిషన్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణచౌక్, డిసెంబర్ 26: కరీంనగర్ ఆర్టీసీ బస్టాండ్‌లో అంబేద్కర్ చిత్రపటానికి ఆర్ఎం సుచరిత నివాళులర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎం భూపతిరెడ్డి, డీఎంలు మల్లయ్య, మల్లేశం, పర్సనల్ మేనేజర్ చంద్రయ్య పాల్గొన్నారు. నగరంలోని అంబేద్కర్ విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ పూల మాల వేసి నివాళులర్పించారు. స్థానిక రిపబ్లికన్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి తెలంగాణ లేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ పూల మాల వేసి నివాళులర్పించారు. లేబర్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 6: నగరంలోని 8వ డివిజన్ (అల్గునూర్)లో అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ విగ్రహ కమిటీ, యువజన సంఘం నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సల్ల శారద-రవీందర్, సింగిల్ విండో చైర్మన్ సింగిరెడ్డి స్వామి రెడ్డి, విగ్రహ కమిటీ అధ్యక్షుడు గూడ కనకయ్య, అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షుడు దాసం కమలాకర్, దాసం కృష్ణస్వామి, అల్గునూర్ మాజీ సర్పంచ్ చిందం కిష్టయ్య, మాజీ వార్డు సభ్యులు గోపు మల్లారెడ్డి, కాత కొమురయ్య, అంబేద్కర్ సంఘం సభ్యులు దాసం సుధాకర్, దాసం జంపయ్య, నక్క చంద్రయ్య, కుంబాల లింగయ్య, జక్కుల రవీందర్, గంజి సంజీవ్, కటకం సంజీవ్, కర్ర కిషన్, జక్కుల శ్రీహరి, దాసం రత్నం, సిరిసిల్ల నర్సయ్య, సిరిసిల్ల చంద్రయ్య, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు దాసం ప్రేమ్‌కుమార్, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి వొద్దమల్ల కౌశిక్, యువజన సంఘం సభ్యులు గట్టెపల్లి దీపక్, గంజి అనుదీప్, కొంపెల్లి రాజశేఖర్, ముత్తమల్ల నిఖిల్, బందెల సిద్ధార్థ్, దాసం ప్రశాంత్, సంఘం సభ్యులు పాల్గొన్నారు. అలాగే, తెలంగాణ ఆర్ట్, ఫిజికల్, వర్క్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ (టీపీవేటా) జిల్లా శాఖ అధ్యక్షుడు తాడూరి లక్ష్మీనారాయణ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా బాధ్యులు పబ్బతి రఘు, కర్ర సుమ, సంపత్, సుమన్, విజయలక్ష్మి, గీతా రాణి, కనకం భారతి, పిట్టల తిరుపతి, రౌతు రవికుమార్, అనిత, గంధం విజయ, మల్యాల రవి, విజయ్ కుమార్, సరళ, తదితరులు పాల్గొన్నారు.

ముకరంపుర, డిసెంబర్ 6: కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో బుధవారం అంబేద్కర్ చిత్రపటానికి చైర్మన్ రెడ్డవేని మధు పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సెక్రటరీ పురుషోత్తం, మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

రామడుగులో..

చొప్పదండి (రామడుగు), డిసెంబర్ 6: రామడుగులో అంబేద్కర్ విగ్రహానికి ఎంపీపీ కలిగేటి కవిత, ప్రజాప్రతినిధులు, నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వీర్ల నర్సింగరావు, నాయకులు బొమ్మరవేని తిరుపతి, మామిడి లత-కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి పట్టణంలో...

చొప్పదండి, డిసెంబర్ 6: పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పెద్దెల్లి శ్రీనివాస్, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ చిలుక రవీందర్, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య-వినయ్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి-సాంబయ్య, కౌన్సిలర్లు కొట్టె అశోక్, మాడూరి శ్రీనివాస్, దండె జమున-కృష్ణ, మానస-గంగయ్య, జ్యోతి-రామకృష్ణ, ఎంపీటీసీ బత్తుల లక్ష్మీనారాయణ, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చీకట్ల రాజశేఖర్, లెజెండ్ యూత్ అధ్యక్షుడు కొంకటి సందీప్, అంబేద్కర్ సంఘం నాయకులు గోలిపెల్లి మోహన్, కల్లెపెల్లి కనకయ్య, రాజలింగం, కడారి శంకర్, గంగరాజు, సదానందం, సునీల్, రమేశ్, అనిల్, కళ్యాణ్, అంబేద్కర్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

గంగాధర మండలంలో...

గంగాధర, డిసెంబర్ 6: మండలంలోని మధురానగర్‌లో కొండగట్టు దేవస్థానం డైరెక్టర్లు పుల్కం నర్సయ్య, బండపెల్లి యాదగిరి, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, ఆర్బీఎస్ మండల కో-ఆర్డినేటర్ పుల్కం గంగన్న, గట్టుభూత్కూర్‌లో వైస్ ఎంపీపీ కంకణాల రాజ్‌గోపాల్‌రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు తాళ్ల శ్రీనివాస్, బెజ్జంకి కళ్యాణ్, దాతు అంజయ్య, పెంచాల చందు, కోల ప్రభాకర్, పెరుక గవాస్కర్, పొత్తూరి సురేశ్, రాజు, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలోని 8వ డివిజన్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ సల్ల శారదారవీందర్, అంబేద్కర్ సంఘం, ఆయా పార్టీల నాయకులు

కరీంనగర్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎంఐఎం నాయకుడు గులాం అహ్మద్ హుస్సేన్, తదితరులు

కరీంనగర్‌రూరల్: చామనపల్లిలో అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ లక్ష్మయ్య, తదితరులు

చొప్పదండి: అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ కలిగేటి కవిత, నాయకులు

కరీంనగర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్

గంగాధర: గట్టుభూత్కూర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైస్ ఎంపీపీ రాజ్‌గోపాల్‌రెడ్డి, నాయకులు

కరీంనగర్‌రూరల్: మొగ్దుంపూర్‌లో అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

NOTICE

IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGE AT HUZURABAD

O.S.No. (311) of 2023

Between:

Nuniganti Manohara ...Plaintiff

AND

1. To Whom So Ever It May Concern
2. The Tahsildar, Shankarapatnam
3. The Commissioner, Police Commissionerate, Ramagundam

To, ...Defendants

Defendant N0.1

To Whom So Ever It May Concern

Whereas the above named plaintiff have filed suit O.S. No. 311 of 2023 against you the defendant no. 1 and other defendants for declaration that the plaintiff is the only Legal Heir of the deceased Nuniganti Andraiah S/o. Rajaiah and that the Plaintiff is entitled to receive death benefits and also for employment under Compassionate Appointment Scheme. Whereas the notice to you the defendant no. 1 is to be sent through paper publication.

Take notice that, the above case stands posted on 20.12.2023 at 10:30 a.m. before the above court for your appearance and counter if any. In default of your appearance on the above date and time, the matter will be heard and decided in your absence as per law.

// By Order of the court //

Sd/- **CH. VEERASWAMY, Advocate, Karimnagar. Cell: 98666 05003.**